17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,18 జనవరి 2024


# దద్దరిల్లిన అనపర్తి - అంగరంగ వైభవంగా వీరుళ్ళమ్మ తల్లి జాతర



**అనపర్తి, మేజర్ న్యూస్ :** విశేష జన సమూహంతో అనపర్తి ఒక్కసారిగా దద్దరిల్లింది. అనపర్తి జన సంద్రాన్ని తలపించింది. అనపర్తి గ్రామదేవత చల్లని తల్లి, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి, సంతాన లక్ష్మిగా ఎంతో ప్రాముఖ్యత, ప్రసిద్ధిగాంచిన వీరుళ్ళమ్మ తల్లి జాతరకు భక్తులు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి రోజున జాతర నిర్వహించడం, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఎంతో ఘనంగా తీర్థ మహోత్సవములు నిర్వహిస్తారు. జాతర అత్యంత మహోత్సవములకు ఈ ప్రాంతం ఉండే కాకుండా, ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా అమ్మవారి జాతరకు తరలి వస్తారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి జరిగిన జాతర మహోత్సవములకు, మంగళవారం జరిగిన తీర్థ మహోత్సవములకు పెద్ద ఎత్తున జనం రావడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు, ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. ఆలయ ప్రాంతంలోని రోడ్లన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించడంతో విద్యుత్ దీపాల వెలుతురుతో రోడ్లన్నీ శోభాయమానంగా మారాయి. జాతరలో కమిటీ ఏర్పాటు చేసిన గరగ నృత్యాలు, కోయ డాన్స్, బ్యాండ్ మేళాలు, శక్తి వేషాలు, గొర్ర గేదెలు, కర్ర సాధకం, గారడీలు, మ్యాజిక్ నైట్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బాణసంచా పోటీలు నిర్వహించారు. అదేవిధంగా మూడు రోజుల పాటు జరిగే అమ్మవారి తీర్థ మహోత్సవానికి మొదటి రోజు మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున దర్శనానికి విచ్చేసి క్యూ లో నిలబడి అమ్మవారిని దర్శించుకున్నారు.

# అట్టహాసంగా మేడపాటి ప్రమాణ స్వీకారం

**- రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ**
**- మంత్రులు చెల్లుబోయిన వేణు, జోగి రమేష్ హాజరు**





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా మేడపాటి షర్మిలారెడ్డి బుధవారం ఉదయం విజయవాడ ఆటోనగర్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, జోగి రమేష్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరరావు, ఏపీ గ్రీనింగ్ & బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ దవులూరి దొరబాబు, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ లక్ష్మీశ తదితర ప్రముఖులు హాజరయ్యారు. తొలుత రాజమహేంద్రవరం హైటెక్ బస్టాండ్ వద్ద గల స్వర్గీయ మేడపాటి సీతారామరెడ్డి విగ్రహం వద్ద నుండి అభిమానులు, బంధుమిత్రులతో కలసి భారీ కాన్వాయ్‌తో విజయవాడకు బయలు దేరారు. విజయవాడ ఆటో నగర్ వద్ద గల సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద వేద పండితులు, సంస్థ సిబ్బంది పూర్ణకుంభంతో ఆమెకు స్వాగతం పలికారు. గణపతి పూజ అనంతరం 12.51 నిమిషాలకు తన సీటులో ఆశీనురాలైన షర్మిలారెడ్డి రిజిస్టర్‌లో సంతకం చేసి తన బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై అపార నమ్మకంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వ లక్ష్యాలు అర్హులైన ప్రతి పేదవాడికీ చేరేలా శాయశక్తులా కృషిచేస్తానన్నారు. ఈ పదవి తనకు లభించడం వెనుక ఎంతగానో సహకరించిన వైసీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ పి.మిథున్‌రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు జక్కంపూడి రాజా తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్యాలయ సిబ్బందితోపాటు వైఎస్సార్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాజమహేంద్రవరం అర్బన్ మరియు రూరల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో వైఎస్ షర్మిల చేరడం సమంజసం కాదు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో వైఎస్ షర్మిల చేరడం సబవు, సమంజసం కాదని పౌరసరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్, వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహిళా విభాగం గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ జమ్మలమడక నాగమణి సూచించారు. కాంగ్రెస్ పార్టీని బతికించేందుకు అప్పట్లో రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేద్దామని అనుమతి అడిగితే ఇచ్చేందుకు నిరాకరించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. పాదయాత్ర వల్ల తనకు వచ్చేది ఏమీ లేదు. పార్టీకి మైలేజ్ వస్తుందని రాజశేఖర్ రెడ్డి నచ్చచెప్పిన తర్వాత మాత్రమే అనుమతి ఇచ్చిన విషయాన్ని షర్మిల గుర్తు చేసుకోవాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కలవడం అంటే దృతరాష్ట్ర కౌగిలి అన్నారు. గతంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో కలిసిన తర్వాత ఆయనను ఎలా వాడుకుని వదిలేసారో తెలీదాని ప్రశ్నించారు. షర్మిల రావడంతో వైసిపి ఓటు బ్యాంకు చీలిపోతుందంటూ చేస్తున్న ఆరోపణలు కూడా పూర్తి అవాస్తవం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అన్యాయంగా విడదీసిన కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఏనాడూ క్షమించరని, అందుకే ఆ పార్టీ పూర్తిగా భూస్థాపితం అయిపోయింది అన్నారు. ఈ పార్టీ రాష్ట్ర ప్రజలకు చేసిన అన్యాయాన్ని ఈ తరం మర్చిపోదన్న విషయాన్ని షర్మిల గుర్తు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతిపక్షాలు కూడా అభినందిస్తున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మ ఒడి, విద్యా దీవెన, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి పథకాలను ప్రతిపక్షాలు సైతం అభినందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం అంటే తన కుటుంబానికి అన్యాయం చేసినట్లే అన్నారు. జగన్ ను తప్పుడు ఆరోపణలతో 16 నెలలపాటు జైలుకు పంపిన పార్టీ కాంగ్రెస్ అన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. కావలసినప్పుడు వాడుకోవడం, అనంతరం కరివేపాకులా తీసి పడేయడం కాంగ్రెస్ పార్టీకి ఆనవాయితీ అన్నారు.రాజశేఖర్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని సంవత్సరాల సమయం తీసుకుందో షర్మిల గుర్తు చేసుకోవాలన్నారు. పార్టీపై అభిమానంతో ఆయన పాదయాత్ర చేయడమే కాదు రెండుసార్లు అధికారంలోకి పార్టీని తీసుకువస్తే ఆయనను ముఖ్యమంత్రిగా ప్రకటించేందుకు ఎంత సమయం తీసుకున్నదిషర్మిల అడిగి తెలుసుకోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ షర్మిలను పక్కన పెట్టిన విషయం నిజం కాదా అన్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో తిరుగులేని శక్తిగా ఉన్న ముఖ్యమంత్రి జగను దెబ్బకొట్టేందుకు కుటుంబంలో చిచ్చు పెడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంను షర్మిల ఎలా సమర్థిస్తారు అన్నారు. ప్రతి కుటుంబంలో సమస్యలు ఉంటాయి, ఏదైనా ఉంటే నాలుగు గోడల మధ్య పెద్దలతో మాట్లాడుకోవాలి అంతే తప్ప కాంగ్రెస్ పార్టీ ఉచ్చులో పడి సొంత అన్నను ఏదో చేద్దామన్న భ్రమలో ఉండడం మంచిది కాదని హితవు పలికారు. ఎన్ని శక్తులు ఏకమైనా, ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా మరోసారి రాష్ట్రంలోఅధికారంలోకి వచ్చేది జగన్ ప్రభుత్వమేనని నాగమణి ధీమావ్యక్తం చేశారు.గతంలో టిడిపి కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఏం చేసిందో ప్రతి ఒక్కరికి తెలుసని, మరోసారి షర్మిల కాంగ్రెస్‌లో చేరి తన భవిష్యత్తును తానే పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షర్మిల నిర్ణయాన్ని కచ్చితంగా కాంగ్రెస్ వాదులే వ్యతిరేకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పిసిసి అధ్యక్షులుగా తెలంగాణకు చెందిన షర్మిలను ఎలా నియామిస్తారు అంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కి చెందిన మాజీ ఎంపీ అలా వ్యాఖ్యలు చేసినప్పుడు షర్మిల స్పందించలేక పోయారు, ఆమెపై తెలంగాణ ముద్ర వేసారు. తెలంగాణలో ఆమెను పార్టీ పక్కనపెట్టేసింది, ఇప్పుడు అవసరం కోసం ఏపీకి తీసుకువచ్చింది, అవసరం తీరిన తర్వాత మళ్ళీ గాలికి వదిలేస్తుంది, ఈ విషయాన్ని గుర్తించుకోవాలని నాగమణి సూచించారు.

## 'బడ్జెట్' ప్రతిపాదనలను సిద్ధం చేయండి

**- కమిషనర్ నాగ నరసింహారావు**
**- వివిధ విభాగాధిపతులతో సమీక్ష**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రానున్న 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అధికారులను ఆదేశించారు. బడ్జెట్ ప్రతిపాదనలపై స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం అన్ని విభాగాధిపతులతో సమీక్షించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సవరించిన బడ్జెట్ ప్రతిపాదనలు, 2024-25 బడ్జెట్ అంచనాల పై అధికారులతో చర్చించారు. ఈనెల 20వ తేదీ నాటి కల్లా ప్రతిపాదనలను పూర్తిచేసేలా అయా విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పి.సత్య కుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీని వాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, ఏసిపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, ఏవో శిరీష్,ఈఈ మాధవి, వివిధ విభాగాలసూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## ముగిసిన డివైఎఫ్ఐ సిఐటియు 9వ సంక్రాంతి సంబరాలు



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** యువత చెడు మార్గాల వైపు వెళ్ళకుండా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని కనమత రెడ్డి బాబురావు అన్నారు. త్యాజంపూడి హైస్కూల్లో డివైఎఫ్ఐ సిఐటియు ఆధ్వర్యంలో 9వ సంక్రాంతి సంబరాలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కనమత రెడ్డి బాబురావు మాట్లాడుతూ ఊరంతా పండుగ గా సంక్రాంతి నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ కమిటీకి అభినందనలు తెలిపారు (కనమత రెడ్డి పిచ్చిరెడ్డి మెమోరియల్) త్యా జంపూడి గ్రామ ఉపసర్పంచ్ కుసులూరి సతీష్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తూ త్యాజంపూడి గ్రామానికి పేరు తీసుకురావడం మంచి పరిణామం అన్నారు. కోడిపందాలు జోధాలను యువత వ్యతిరేకించాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గారపాటి ప్రసన్న కృష్ణ అన్నారు అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు హుస్సే శంకరుడు గ్రామ మాజీ సర్పంచ్ పల్లి రత్నారెడ్డి డిసిసిబి అధ్యక్షులు కాకర్ల శోభన్ త్యాజంపూడి ఎంపిటీసీ సభ్యులు కాలు వెంకటరత్నం ,పల్లి పండు మాజీ అధ్యక్షులు అక్కిన సుబ్బారావు డిఓఎఫ్ఐ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు నాని , కార్యదర్శి కొత్తపల్లి తాతారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు అయినపర్తి శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు సిరిగినీడి రమేష్, పరపతి సోమశేఖర్, సిద్ధంశెట్టి శ్రీనివాసరావు తదితరులు చేతుల మీదుగా బహుమతులు అందజేయబడ్డాయి. పెద్ద ఎత్తున గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనా విధానం అనుసరణీయం



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ప్రపంచమేధావి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానం అనుసరణీయం, యువతకు స్ఫూర్తిదాయకమని, ఆ మహనీయుని సేవలు గుర్తుండిపోయేలా విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం అందరికీ గర్వకారణమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు విజయవాడ నందు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను పురస్కరించుకొని సామాజిక సమత సంకల్పం కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా స్థాయి అధికారులు, జిల్లాలో ఉన్న పలువురు అంబేద్కర్ సంక్షేమ సంఘాలకు చెందిన అభిమానులు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తదుపరి ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు రుగ్మతలను రూపుమాపేందుకు అంబేద్కర్ ఎంతగానో పాటుపడ్డారన్నారు. అటువంటి మహనీయుని 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున 20 ఎకరాలలో 400 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. విగ్రహం కింది కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు, వసతి కల్పించే విధంగా ఓపెన్ థియేటర్, గ్రంథాలయం ఏర్పాటు చేశారన్నారు. ఈనెల 19వ తేదీన జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి లక్షలాది ప్రజలు వస్తున్నారని, జిల్లాలో సుమారు నాలుగు వేల మంది విగ్రహావిష్కరణ కొరకు విజయవాడ వెళ్లేందుకు ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గం నుండి 15 బస్సులు చొప్పున ఏడు నియోజకవర్గాల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉచితంగా కల్పించడం జరిగిందన్నారు. ఎంపీడీవోలు ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని ఆయన స్పష్టం చేశారు. పి.గన్నవరం శాసన సభ్యులు కే.చిట్టిబాబు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా ఈ ఆవిష్కరణ నిలవనున్నదన్నారు. విజయవాడ నడిబొడ్డున విగ్రహం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం అభినందనీయమని అందులకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను, భావజాలాన్ని త్రికరణ శుద్ధిగా అందరూ ఆచరించడమే ఆయన అర్పించే ఘనమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సాధికారత అధికారిని పి.జ్యోతిలక్ష్మి దేవి, హితకారిణి సమాజం చైర్ పర్సన్ కాశీ బాల మునికుమారి, వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్, జడ్పిటిసి లు పందిరి శ్రీహరి, గడ్డం సంపత్‌రావు, మట్ట శైలజ, ప్రముఖులు జంగా బాబురావు, డిబి లోక్, వివిధ శాఖల చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర ప్రదర్శన

**- దేశ ప్రజలందరికీ ఆదర్శనీయులు అంబేద్కర్**
**- జీవిత విశేషాల ఛాయాచిత్ర ప్రదర్శన**
**- రెండు రోజుల పాటు చిత్ర ప్రదర్శన నిర్వహించనున్నాం**
**- జిల్లా కలెక్టర్ డా. కే మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశ ప్రజలు అందరికీ ఆదర్శనీయుడని జిల్లా కలెక్టర్ డా. మాధవీలత పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను జిల్లా కలెక్టర్ డా.కే. మాధవీలత జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, డిఆర్ఓ నరసింహులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భాల కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, అంబేద్కర్ జననం, బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, రాజ్యాంగ రచన, వివిధ ఘట్టాలకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శన ఎంతో ఆసక్తిని కలిగించిందన్నారు. యువతకు, ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 19న విజయవాడలో 125 అడుగుల విగ్రహం, అంబేద్కర్ సేవలకు ప్రతిరూపంగా నిర్మించిన స్మృతి వనాన్ని ప్రారంభించనున్నారన్నారు. జిల్లాలో ఇప్పటికే జనవరి 9 నుండి నుంచి 12 తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయం, మండలం, జిల్లా స్థాయిల్లో జన్ భగీదర్ కార్యక్రమం కింద అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించడం, జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత విశేషాలపై అవగాహన పెంపొందిస్తూ వివిధ పోటీలు ఇతర కార్యక్రమాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామ సచివాలయ స్థాయిలోని అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసి ఘనంగా నివాళులర్పించడం, ఆయన జీవిత విశేషాలపై చర్చించడం జరిగిందన్నారు. అదే నేపథ్యంలో అంబేద్కర్ జీవిత ఘట్టాలకు సంబంధించిన ఛాయా చిత్ర ప్రదర్శనను కలెక్టరేట్ లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ భారత దేశంలో ఎన్నో సామాజిక వర్గాలు ఉన్నప్పటికీ ప్రజలంతా ఐకమత్యంతో ఉండడం రాజ్యాంగ ద్వారానే సాధ్యమని తెలిపారు. పేదరికంలో జన్మించినప్పటికీ అన్ని పరిస్థితులను అధిగమిస్తూ .. చదువుతూనే ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి మార్గ నిర్దేశకులుగా చరిత్రలో నిలిచిపోయారని ఆయన జీవితాశయాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా అధికారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై ఏర్పాటుచేసిన ఛాయా చిత్ర ప్రదర్శను పెద్ద ఎత్తున వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు తిలకించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ్, డిఆర్ఓ జి. నరసింహులు ఆర్డీఓ ఏ చైత్రవర్షిణి, కేఆర్ సీ డిప్యూటీ నాయక్, డియంహెచ్ఓ డా.కె. వేంకటేశ్వర రావు, డిసిహెచ్ఒ డా. ఎమ్. సనత్ కుమారి, సీపీఓ ఎల్. అప్పల కొండ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం సందీప్, డి ఐ పి ఆర్ ఓ సి ఎస్ శ్రీనివాస్, డిపిఆర్ఓఐ కాసయ్య,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె. విజయ కుమారి,డి ఈఓ ఎస్. అబ్రహం, డిఎల్‌డిఓ పి.వీణాదేవి, సివిల్ సప్లై జిల్లామేనేజరు వి.నాగార్జున రెడ్డి, ఎస్ ఈ పిఆర్ ఎ బి వి ప్రసాద్, ఎస్ఈఆర్‌డబ్ల్యు ఎస్ డి.బాల శంకరరావు, డిఎల్‌డివో వి.శాంతమణి పలువురు జిల్లా శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర నియోజక వర్గ స్థాయి క్రీడల నిర్వహణకు సిద్ధం అవ్వాలి

**- జేసీ తేజ్ భరత్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా జిల్లాలో ఈనెల 23వ తేదీ మండల స్థాయి క్రీడలు పూర్తి అయి నియోజక స్థాయి క్రీడల నిర్వహణకు సిద్ధం చెయ్యాలని జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు ఆడుదాం ఆంధ్ర పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పట వరకు సచివాలయ స్థాయి అడుదాం ఆంధ్ర టోర్నమెంట్స్ పూర్తయ్యాయని, జనవరి 23 వరకు మండల స్థాయి క్రీడలు జరుగుతాయన్నారు. మండల స్థాయిలో క్రికెట్, బ్యాట్మెంటన్, వాలీబాల్, కోకో, కబాడీ మొత్తం బృందాలు 4,849 గాను ఈరోజు వరకు 2,808 టీములు పోటీలో పాల్గొన్నాయని, మిగిలిన క్రీడా లలో 2041 బృందాలు లో ఈ నెల 23వ తేదీ వరకు క్రీడా పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. జనవరి 24వ తేదీ నుంచి నిర్వహించే నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ కు సంబంధించి సంబంధిత అధికారులు క్రీడా పోటీలు నిర్వహించేందుకు గాను గ్రౌండ్స్ నిర్వహణ, ఆహారం, రవాణా, వీడియో చిత్రీకరణ, క్రీడ సామాగ్రి, మెరిటేరియల్ సర్టిఫికెట్స్, మౌలిక వసతులు ఇతర అంశాలకు సంబంధించి పూర్తిస్థాయి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు.

## ఎం.ఆనంద్ ఆర్.కుమార్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.ఆనంద్ ఆర్.కుమార్ సిద్ధాంత వ్యాసం "ఏన్ ఎఫీషియంట్ మెటా హ్యూరిస్టిక్ సెర్చ్ ఆప్టిమైజేషన్ అండ్ రీసోర్స్ కాన్‌స్ట్రయింట్ బేస్డ్ వర్క్ షెడ్యూలింగ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ క్లౌడ్ కంప్యూటింగ్ ఎన్విరాన్‌మెంట్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్& ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. ఎం.ఆనంద్ ఆర్.కుమార్ తన సిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని శ్రేయాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ &టెక్నాలజీ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎస్.సాయి సత్యనారాయణరెడ్డి మరియు మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్శిటీ సిఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.బాబురెడ్డి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## జి.వెంకట రామాంజనేయులుకి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు జి.వెంకట రామాంజనేయులు సిద్ధాంత వ్యాసం "మోడలింగ్ థర్మల్ లోడింగ్ ఈక్వివేలంట్ టు మెకానికల్ లోడింగ్ ఫర్ ఫెర్రస్ మెటీరియల్స్ యూజింగ్ ఇంటర్‌ఫేసియల్ ఫ్రాక్చర్ మెకానిక్స్ : ఏ కంప్యూటేషనల్ స్టడీ యూజింగ్ ఫైనైట్ ఎలిమెంట్ మెథడ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. జి.వెంకట రామాంజనేయులు తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెల్ (ఎఫ్‌డిసి) డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.



# 37వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** 37వ రోజు అంగన్ వాడీల సమ్మె కొనసాగింది. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు ప్రదర్శనగా వెళ్ళి సమాధానాల లేఖలను అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కార్యదర్శి దాడి బేబి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీలకు సోకాజ్ నోటీలను రిజిస్టర్ పోస్ట్ ద్వారా, గోడలకు అందించడం ద్వారా సమాచారం తెలియదేస్తున్నట్టు తెలిపారు అన్నారు. వాటన్నింటికి సమాదానాలను ఐసిడిఎస్ కార్యాలయంనికి ప్రదర్శనగా వచ్చి ఇవ్వడం జరిగిందని అన్నారు. సోకాజ్ నోటీసులను ఇవ్వడం చట్టవిరుద్ధమని తెలిపారు. చట్టప్రకారం సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెకు వెళ్ళడం జరిగిందని తెలిపారు. చరిత్రలో అంగన్ వాడీల సమ్మె ఒక చారిత్రక ఘట్టంగా నిలువనున్నదని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, ఎ.పి.అంగన్ వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు దడాల పద్మ, ఇ.చంద్రావతి, సిఐటియు నాయకులు క్రాంతి కుమార్, గడిగట్ల సత్తిబాబు, టి.నాగమణి, అమలావతి, ఎస్తేరు రాణి, టి.ఎల్.పద్మ, మహాలక్ష్మీ, మంగాలక్ష్మీ, సూర్యకుమారి, రజనీ, ఎస్.కె.పాపయ్యమ్మ, తులసి, వరలక్ష్మీ, లోవతల్లి, నూకరత్నం, చక్రవేణి, కాలే దేవి తదితరులు పాల్గొన్నారు.

# బోయ, వాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు

**– ఆదివాసీ జేఏసీ డిమాండ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** బోయ, వాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని ఆదివాసీ జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం పరిధిలోని ఇందుకూరు ఆదివాసీ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, ఆదివాసి మహాసభ జిల్లా అధ్యక్షులు మడకం బంగారు బాబు దొర అధ్యక్షత వహించారు. ముందుగా ఆదివాసీ పెద్దలు ఆదివాసీ భవనం నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం ఆదివాసీ జెండాను ఆదివాసీ కురువృద్ధుడు కంగల బాలు దొర ఎగురవేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ మైదాన ప్రాంత బోయ, వాల్మీకి, బెంతు, ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని తక్షణమే రద్దు చేయాలని, ఆదివాసులకు ప్రత్యేక కాలం రిలీజినియన్ కోడ్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం నిర్వాసితులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్వాసితులకు శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టం-2023 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడం రాజ్యాంగ



విరుద్ధమని, అటవీ సంరక్షణ సవరణ చట్టం 2023 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి, యూసీసీ సివిల్ కోడ్ రద్దు చేయాలని, ఆశ్రమ పాఠశాలల్లో ఇరువురు వంతున ఏ.ఎన్.యం లను నియమించాలని, ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంత చట్టాలు, జీవోలు ఏజెన్సీ ప్రాంతంలో అమలు చేయరాదని, 2019లో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆదివాసీ నిరుద్యోగులకు గుండెకాయ లాంటి జీవో నెంబర్ 3 ని రద్దుచేసి ఆదివాసి నిరుద్యోగ ఉపాధ్యాయ పట్టభద్రులను రోడ్డున పడేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేసి ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులు, చట్టాలు, జీవోలు కాపాడవలసిన బాధ్యత నేటి తరం యువతీ యువకులు, విద్యార్థులపై ఉందనే అంశాలపై ఈ సమావేశంలో చర్చించామన్నారు. అలాగే ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9,10,11 తేదీలలో చింతూరు మండల కేంద్రంలో జాతీయస్థాయిలో ఆదివాసీ సాంస్కృతిక సమ్మేళనం 5వ రేలా పండూం సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతీరోజు ఉదయం 10:00 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆదివాసీ హక్కులు, చట్టాలు, జివోలు, కోయ బాల సాహిత్యం, ఆదివాసీ సంస్కృతి, భారత రాజ్యాంగం తదితర అంశాలపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వివిధ రాష్ట్రాల ఆదివాసీ కళాకారులచే ఆదివాసీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి వచ్చే ఆదివాసీ మేధావులు, ఉద్యోగులు, కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతీయువకులు, విద్యార్థులు ముందుగా వారి పేర్లు సెల్ ఫోన్ నెంబర్లు 96420 67386, 95028 69683 లో సంప్రదించి నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కంగల పెంటన్నదొర, కుంజం వెంకన్నదొర, కుంజం శ్రీనువాసుదొర, కారం రంగారావుదొర, ముర్రం నూకన్నదొర, కొమరం రామకృష్ణదొర, పూసం రామన్నదొర, మడి శ్రీరాములుదొర, నడిపుడి ఎర్రం రెడ్డి, మడకం రామకృష్ణదొర, మన్నేపల్లి కనకారావు, తుర్రం రాజశేఖర్, కంగల నాగన్నదొర, కుంజం పండుదొర తదితరులు పాల్గొన్నారు.

### కోడి పందాలు జరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకున్నాము

**– పెదపూడి ఎస్ఐ శోభన్ కుమార్**

**పెదపూడి, మేజర్ న్యూస్ :** పెదపూడి మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాంప్రదాయం ముసుగులో ఎటువంటి అసాంఘిక చర్యలు జరగకుండా ఉక్కుపాదం మోపినట్లు పెదపూడి ఎస్ఐ శోభన్ కుమార్ తెలిపారు. మండలంలో కోడీ పందాలు, గుండాటా జరగకుండా అడ్డుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు. పందాలు నిర్వహించే వారిపై దాడులు చేసి కోళ్ళు, కత్తులను స్వాదినం చేసుకున్నట్లు ఎస్ ఐ శోభన్ కుమార్ తెలిపారు. పెదపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో 14,15,16వ తేదీలలో వివిధ గ్రామాలలో కోడిపందాలు, పేకాటల పై దాడులు చేసి మొత్తం 41 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆలాగే 16 కోళ్లను, 16 కోడి కత్తులను మరియు రూ.15,760 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## మండలంలో పతంగుల పండుగ

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో చిన్నారులు, మహిళలు పతంగులను ఎగురవేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం న్యూస్ పేపర్, ప్లాస్టిక్ పేపర్‌తో తయారుచేసిన వివిధ రకాల ఆకృతులతో కూడిన పతంగులను కుటుంబ సమేతంగా తన ఇంటి మేడ పైకి వెళ్లి ఆకాశంలోకి పతంగులను ఎగురవేశారు. చిన్నారులు పతంగులు ఎగురవేయడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. తెలుగు ప్రజల పెద్ద పండుగ సంక్రాంతికి సుదూర ప్రాంతాల్లో వివిధ ఉద్యోగాలు, వృత్తి రీత్యా స్థిరపడిన కుటుంబ సభ్యులు అక్కా చెల్లెమ్మలు, అన్నదమ్ములు పుట్టింటికి చేరుకుని వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడమే కాకుండా ఆనందంగా గడుపుతూ పతంగులను ఎగురవేసే దృశ్యం రాజవొమ్మంగిలో అనేక చోట్ల కనిపించింది.

### పంచాయతీ స్థాయిలో అభివృద్ధి పనులు గుర్తింపు, ఆన్లైన్‌పై అవగాహన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించాలని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలు నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ స్థాయిలో అభివృద్ధి పనులను గుర్తించి ఈనెల 29 లోగా ఆన్లైన్ చేయాలని ఎంపీడీవో ఎం వి రంగారావు అన్నారు. ప్రజలకు అవసరమైన త్రాగునీటి సదుపాయం, డ్రైనేజ్, సిసి రోడ్లు, బోర్ వెల్స్ తదితర పనులను స్థానిక సర్పంచ్, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గుర్తించి గ్రామ స్వరాజ్ యాప్ లో ఆన్లైన్ చేయాలన్నారు. వర్క్ ఎస్టిమేషన్ వేసి నిధులు మంజూరు కొరకు ప్రపోజల్స్ పంపడం జరుగుతుందన్నారు. పి వి టి జి హౌస్ హెూల్డ్ సర్వే ఏమైనా మిగిలి ఉంటే రెండు రోజుల్లో పూర్తి చేయాలని హౌసింగ్ డిఈ వెంకట నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ టిసి చుంద్రు లోవ లక్ష్మి, సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, హౌసింగ్ ఏఈ వెంకటేష్, ఇన్చార్జిఈ ఓ పి ఆర్ డి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, మనోహర్ ఉన్నారు.

## నెల్లిపాకలో నేడు ఎన్టీఆర్ వర్ధంతి సభ

**– పుట్టి రమేష్ బాబు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో గురువారం నాడు నెల్లిపాక సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉదయం 10:30 గంటలకు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సభను మరియు నివాళులు అర్పించబడునని, ఆ సభకు ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ హెూదాలో గల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి రావులపాలెంకు చెందిన కొనాల ప్రభాకర్ రెడ్డి, సుశీల దంపతులు రూ.1,00,116 లు; వాడపల్లికి చెందిన మీసాల పవన్ కుమార్ రూ.20,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

### జగన్మోహిని కేశవ స్వామికి 1 కేజీ 335 గ్రాముల వెండి నక్షత్ర హారతి బహుకరణ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామిని దర్శించుకుని ర్యాలి గ్రామానికి చెందిన కోదాటి కృష్ణ సాయినాథ్ , సత్య సాయి పావని దంపతులు రూ.1,09,990 విలువ గల 1 కేజీ 335 గ్రాముల వెండి నక్షత్ర హారతి ఈవో కృష్ణ చైతన్యకు అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆశీర్వచనం, శ్రీ స్వామివారి ఫొటో, శేష వస్త్రం, చరిత్ర పుస్తకం అందించారు.

### ఎస్.ఉమామహేశ్వరరావుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎస్.ఉమామహేశ్వరరావు సిద్ధాంత వ్యాసం "ఆప్టిమల్ కో-ఆపరేటివ్ స్పెక్ట్రం సెన్సింగ్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ స్పెక్ట్రల్ అండ్ ఎనర్జీ ఎఫీషియన్సీ ఆఫ్ అండర్‌వాటర్ ఛానల్ కమ్యూనికేషన్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. ఎస్.ఉమామహేశ్వరరావు తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఆర్.మధు మరియు టెక్కలిలోని ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & మేనేజ్‌మెంట్ ఈసిఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎంఎన్‌విఎస్ఎస్.కుమార్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## వి.హరిణికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు వి.హరిణి సిద్ధాంత వ్యాసం "మిల్లీమీటర్- వేవ్ మైక్రోస్ట్రిప్ ప్యాచ్ యాంటెన్నాస్ ఫర్ 5జి ఫెమ్టోసెల్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. వి.హరిణి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగంఅసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఆర్. మధు మరియు విశాఖపట్నంలోని గాయత్రీ విద్యా పరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎంవిఎస్.సాయిరాం ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## ఎం.ప్రియదర్శినికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.ప్రియదర్శిని సిద్ధాంత వ్యాసం "ఎన్‌హాన్స్‌మెంట్ ఆఫ్ సొల్యూబిలిటీ అండ్ డిసొల్యూషన్ రేట్ అండ్ ఫార్ములేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ పూర్లీ సొల్యూబుల్ బిసిఎస్ క్లాస్-2 డ్రగ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించినది. ఎం.ప్రియదర్శిని తన సిద్ధాంత వ్యాసాన్ని గుంటూరు లోని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ డా.ఏ.ప్రమీలారాణి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## పి.లక్ష్మణరావుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు పి.లక్ష్మణరావు సిద్ధాంత వ్యాసం "ఎన్‌హాన్స్‌మెంట్ ఆఫ్ డిసొల్యూషన్ రేట్, బయోఅవైలబిలిటీ అండ్ ఫార్ములేషన్ డెవలప్‌మెంట్ స్టడీస్ ఆన్ సెలెక్టడ్ క్లాస్-2 యాంటీహైపర్‌టెన్సివ్ డ్రగ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించినది.

పి.లక్ష్మణరావు తన సిద్ధాంత వ్యాసాన్ని గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ డా.ఏ.ప్రమీలారాణి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## 'తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**– అయితాబత్తుల ఆనందరావు**



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అల్లవరం మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణరాజు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా అమలాపురం అసెంబ్లీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పాల్గొని ఈ నెల 20వ తేదీన మండపేటలో జరుగు తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా, భారీ బహిరంగ సభకు అల్లవరం మండలం నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ కార్యాలయం వద్ద మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశమునకు తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ నాయకులు వేగిరాజు వెంకటరాజు, కాకిలేటి సూర్య ప్రకాశం, సీనియర్ నాయకులు యాళ్ళ బ్రహ్మానందం, మండల సెక్రెటరీ కొపనాతి తాతాజీ, మండల రైతు అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు, తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబి, తోట నరసింహారావు, కాంద్రేగుల వీర వెంకట సత్యనారాయణ, గుబ్బల నాగేశ్వరరావు, మంతెన సురేష్ రాజు, కొల్లు విష్ణుమూర్తి, నడింపల్లి సుబ్బరాజు, నార్ని కుమార స్వామి, యాళ్ళ కాసుబాబు, కొప్పిశెట్టి రామకృష్ణారావు, యాసకొను సాంబశివరావు, కొల్లు నిర్గుణ రావు, వేగిరాజు సుబ్బరాజు, మామిడిశెట్టి శ్రీరామ్, మరియు కడలి విజయ్, దొమ్మేటి రామకృష్ణ, కడలి దేవిశ్రీప్రసాద్, రాసూరి రాంబాబు, బొర్రా రాజేష్, రాయుడు రాంబాబు, వాసర్ల అప్పారావు, కడలి శ్రీనివాసరావు, కడలి రామకృష్ణ శెట్టి, బల్ల సత్యనారాయణ, కొల్లు సూర్యనారాయణ మూర్తి, పులిదిండి సత్యనారాయణ, ఎం.శ్రీరామ్, కె.వి.రమణ, బి.అనిల్ కుమార్, చిట్నీడి దానం నాయుడు, జోగి ఆంజనేయులు, కాకిలేటి జానకి రామయ్య, వై గోపాలరావు, బొంతు సుబ్బారావు, బొమ్మిడి నాగేశ్వరరావు, బొమ్మిడి చిరంజీవి, ఓలేటి ధర్మారావు, నల్ల నాగరాజు, చిట్టిగుల ముకేశ్, పాటి వెంకటరామయ్య, షేక్ అజ్మీర్, కే.రాజేష్, పి.గోవిందు, పి.గోవిందరాజు, ఐ.సత్యనారాయణ, కే.కాళిదాస్, చిట్టూరి వెంకటేష్, పి.వి.రమణ, జి.చిన్న, సి.హెచ్. బులిమంగన్న, బొంతు నాగేశ్వరావు, బీర రామారావు, జి.వి.వి. సత్యనారాయణ, వాసర్ల నాగూరు, విత్తనాల శ్రీనివాస్, ఇల్ల సత్యనారాయణ, ములపర్తి వెంకటరమణ, జల్లి దొరబాబు, ఎన్ ధర్మరాజు, ఎన్.కృష్ణ, కే.ప్రసాద్, కే.ఏడుకొండలు, ఆశీర్వాదం, కే.వెంకట రమేష్, కే.శ్రీనివాస్, బి.ఏకాంబరం, యార్లగడ్డ రామకృష్ణ, మోటూరి సత్యనారాయణ, అల్లూరి సత్యనారాయణ రాజు, దొమ్మేటి కృష్ణ భగవాన్, శంకర్, కే.శ్రీనివాసరావు, దొమ్మేడి సత్యనారాయణ, కొల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. మరియు క్లస్టర్లు, గ్రామ సెక్రటరీలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, వివిధ కమిటీలలో ఉన్న నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీకి సుభాష్ కుటుంబం రాజీనామా

**– అణచివేస్తున్న నాయకులకే అందలం వల్లనే దూరం**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి అధిష్టానం తమకి గౌరవం ఇచ్చినా స్థానిక నాయకత్వం తమను ఇబ్బందులకి గురిచేయడం, తమను రాజకీయంగా అణచివేస్తున్నవారికే మళ్ళీ అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని చూడటాన్ని భరించలేక వైఎస్అర్సిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శెట్టిబలిజ యువ నాయకుడు వాసంశెట్టి సుభాష్ ప్రకటించారు. బుధవారం ఆయన స్వగృహ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సుభాష్ ఉద్వేగంగా మాట్లాడారు. పదేళ్లు జగన్ నాయకత్వంలోని వైసీపీ పార్టీ కోసం కోట్లు ఖర్చు పెట్టి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తే తన తల్లికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తానని స్థానిక నాయకత్వం మోసం చేసి తనను కేసుల్లో ఇరికించిందని సుభాష్ ఆవేదన చెందారు. తన తల్లిని మున్సిపల్ చైర్మన్ చేస్తామని ఆర్థికంగా ఖర్చు చేయించారు, చివరి నిమిషంలో అడ్డుకున్నారు. తనకు అధిష్టానం మంచి పదవి ఇస్తాను అంటే ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌తోపాటు మంత్రి విశ్వరూప్ అడ్డుకున్నారన్నారు. తాను పార్టీకి ఎంత సేవ చేసినా, స్థానిక నాయకత్వం సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులపాలు చేసిందన్నారు. అమలాపురం కేసుల్లో తాను లేకున్నా తనతో పాటు వందలాదిమందిని జైలుపాలు చేసారని, ఈ విషయాలన్నీ అధిష్టానం మిదున్ రెడ్డికి తెలిపితే తనను ఓదార్చారు తప్ప వారిపై ఎలాంటి చర్య తీసుకోలేదని సుభాష్ ఆందోళన చెందారు.

తమని ఇబ్బందులకు గురిచేసినవారికే అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని అధిష్టానం నిర్ణయానికి రావటంతో గత్యంతరం లేక వైఎస్ఆర్‌సిపి పార్టీకి తన అనుచరులతో కలిసి రాజీనామా చేస్తున్నట్లు సుభాష్ స్పష్టం చేశారు. తనతోపాటు తండ్రి, వైసీపీ మాజీ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం, తల్లి, కౌన్సిలర్ వాసంశెట్టి కృష్ణకుమారి రాజీనామా చేశారు. వారితోపాటు వందలాది అంది వివిధ మండలాలకు నాయకులు, కార్యకర్తలు సుభాష్‌తోపాటు రాజీనామా చేశారు. కామనగరువు ఎంపిటిసి గుత్తుల ప్రసాద్, మొగళ్లమూరు సర్పంచ్ రాయుడు విష్ణు రాజీనామా చేశారు. అనుయాయులతో ఆలోచించి మరో పార్టీ చేరే విషయంలో నిర్ణయం తీసుకుంటానని సుభాష్ వెల్లడించారు.

# జనవరి 19 నుంచి కులగణన సర్వే

**– కలెక్టర్ మాధవీలత**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈనెల 19 వ తేదీ శుక్రవారం నుంచి నిర్వహించే కుల గణన సర్వే కు సంబంధించిన ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.కే మాధవీలత అధికారులు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సామాజిక సమతా సంకల్పం, ఆడుదాం ఆంధ్ర, కులగణన సర్వే ఇతర అభివృద్ధి అంశాలపై కలెక్టర్.. జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్‌తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుల గణన సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో డోర్ టు డోర్ వివరాలు సేకరించే విధంగా సిద్ధమవ్వాలి అన్నారు. జనవరి 19 శుక్రవారం నుంచి క్షేత్ర స్థాయిలో కులగణన చేపట్టవలసి ఉందని, ఇందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. ఈనెల 19వ తేదీ విజయవాడ పిడబ్ల్యుడి గ్రౌండ్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ జరుగునున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధులను నిర్వహించాలన్నారు.

సామాజిక సమత సంకల్ప కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18వ తేదీన కలెక్టరేట్ న్యాక్ సెంటర్ నందు నిర్వహించే రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా జిల్లాలో ఈనెల 23వ తేదీతో ఆడుదాం మండల స్థాయి క్రీడలు పూర్తవుతాయన్నారు. ఈనెల 24వ తేదీ నుంచి నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి సంబంధిత అధికారులు గ్రౌండ్స్, క్రీడా బృందాలు, వారికి కావలసిన ఆట సామాగ్రి, ఇతర మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి అందజేసీ , క్రీడలను విజయం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, డి ఆర్ వో జి.నరసింహులు, సిపిఓ అప్పలకొండ, డీఈవో ఎస్. అబ్రహం, ఆర్డిఓ ఏ చై త్ర వర్షిని, డిఎల్డి ఓ ఎల్ వీణా దేవి, శాంతమణి, డిపిఓ జె.సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ అధికారి ఎం. సందీప్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం
18 జనవరి 2024


## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో ఉన్న లూథరన్ ఉన్నత పాఠశాల లో 1995-96 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 28 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గురువులు మాట్లాడుతూ 28 సంవత్సరాల తరువాత తమకు తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం పూర్వ విద్యార్థులు గురువులను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్ది వీర వెంకట సత్యకుమార్,శివకోటి లోవరాజు,బద్ది శ్రీదేవి ,ఆకుల దశరధ రామయ్య, పెట్టా ఆనంద్ , మాడెం నాగేశ్వరరావు, కోన వెంకట్రావు,కోటం నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పిసిసి చీఫ్‌గా వైయస్ షర్మిల నియామకం పట్ల నాయకులు హర్షం



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాష్ట్ర పిసిసి చీఫ్‌గా వైయస్ షర్మిల నియామకం పట్ల రాజవొమ్మంగి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వైయస్ షర్మిలను పిసిసి చీఫ్‌గా నియమించినట్లు పార్టీ జనరల్ సెక్రటరీ కె సి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే వైయస్ షర్మిల ను పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షులు ఎస్ కె మహమ్మద్ అలీ, ఎస్ సతీష్, తదితరులు వైయస్ షర్మిలను పిసిసి చీఫ్గా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందని పార్టీకి పూర్వవైభవం సంతరించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

– ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు ఏర్పాటు చేయాలి
– కలెక్టర్ డా.కె మాధవీలత

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జనవరి 26న నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె . మాధవీ లత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో స్థానిక ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించు జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, అడిషనల్ ఎస్పీ ఎల్. చెంచిరెడ్డి, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్,డిఆర్ఓ జి. నరసింహులు తో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ డాకె.మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లను చేయాలన్నారు. జిల్లా నూతనంగా ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను, ఒకసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని అదే తరహాలో అధికారులు వారికి కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహిస్తూ




విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించే పోలీస్ పెరేడ్ ను సిద్ధం చేయడంతో పాటు పోలీస్ బ్యాండ్, జెండా ఆవిష్కరణ వేదిక, బందోబస్తు, తదితర అంశాలకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా విద్యా శాఖ అధికారి కనీసం ఐదు సాంస్కృతిక కార్యక్రమాలకు తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య, మార్కెటింగ్, డ్వామా, పిఆర్, డిపిఓ, హౌసింగ్, టిడ్కో, రూడా, విద్య, డిఆర్డిఏ, మెప్మా, ఆర్డబ్ల్యూఎస్, ఐసిడిఎస్, హెల్త్ తదితర శాఖలు సమన్వయంతో ప్రభుత్వ పథకాలు ప్రతిభంబించేలా శకటాలు ఏర్పాట్లకు ముందస్తు ప్రణాళిక రూపొందించి సిద్ధం చేయాలన్నారు. మెరిటోరియస్ సర్టిఫికెట్ల కోసం ఈనెల 20వ తేదీ లోపు ఆయా శాఖలకు సంబంధించి పేర్లను పంపించాలని జిల్లా రెవెన్యూ అధికారికి పంపించాలని, అవార్డు గ్రహీతలు సాధించిన పనితనం గురించి సంక్షిప్తంగా తెలియ జేయాలన్నారు. ఆర్ట్స్ కళాశాల మైదానం , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సమయంలో ఆర్ట్స్ కళాశాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండాచూడాలని పోలీసు అధికారులు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, అడిషనల్ ఎస్పీ ఎల్. చెంచి రెడ్డి, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ్, డిఆర్ఓ జి. నరసింహులు ఆర్డీఓ ఏ చైత్రవర్షిణి, కేఆర్‌సీ డిప్యూటీ నాయక్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల శిబిరాలపై పోలీసులు దాడి 29 మందిపై కేసులు నమోదు



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు గుండాటలు నిర్వహిస్తున్న శిబిరాలపై గొల్లప్రోలు పోలీసులు దాడి చేసి 29 మంది పై వివిధ సెక్షన్లలో కేసులు నమోదు చేసినట్లు గొల్లప్రోలు ఎస్సై బాలాజీ వివరించారు. చందుర్తి కొడవలి వన్నెపూడి చిన్న జగ్గంపేట గ్రామాలలో పై అధికారులతో కలిసి దాడులు నిర్వహించామని తెలియపరిచారు. నిందితుల వద్ద నుండి సుమారు 2700 నగదు పేక ముక్కలు కోడి కత్తులు కోడి పుంజులు స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై బాలాజీ తెలియపరిచారు.

## గొల్లప్రోలులో భారీ అన్న సమారాధన



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్టణ రావయ్యమ్మరావుపేట కొత్తపేట రామాలయం వద్ద ఆలయ కమిటీ అధ్యక్షుడు జ్యోతుల భీముడు ఆధ్వర్యంలో 69వ. శ్రీరామ త్రయాహం వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీ శోభ కృత నామ సంవత్సరం సంక్రాంతి ముక్కనపు పండగ రోజు బుధవారం ఘనంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీ నేతలతో పాటు పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి ఈ దైవ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు అయినా జ్యోతుల భీముడు శ్రీరామ త్రయాహం కార్యక్రమంపై ఇలా వివరించారు. కొత్తపేట రామాలయం వద్ద ఎటువంటి దైవ కార్యక్రమాలు చేపట్టిన స్వామివారి కార్యక్రమాలకు 69 సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విరాళాలు అందించి స్వామి వారి కార్యక్రమాలను విజయవంతంగా జరిగేలా సహకరిస్తున్నారని శ్రీ రామాలయం ఆలయ కమిటీ అధ్యక్షులు జ్యోతుల భీముడు తెలియపరిచారు.

## ఒకే కుటుంబంలో 370 మంది అద్భుత కలయిక



**పెదపూడి, మేజర్ న్యూస్ :** పెదపూడి మండలం గొల్లల మామిడాడ ఒక అద్భుత కార్యక్రమానికి వేదిక అయ్యింది. ఒకే కుటుంబానికి చెందిన 370 మంది కలయికతో శ్రీదేవి ఫంక్షన్ హాల్ కళకళలాడింది. గొల్లల మామిడాడకు చెందిన మేడపాటి సూరయ్య మాణిక్యాంకు చెందిన వారసుల కలయికకు ఆ కుటుంబానికి చెందిన పప్పు చిన్న రెడ్డి, చిర్ల ధనకోటి వెంకటరెడ్డి, మేడపాటి వెంకటరామారెడ్డి, ద్వారంపూడి గంగిరెడ్డి, తేతలి భువనేశ్వరి, కర్రి కాత్యాయని శ్రీకరం చుట్టారు. సంక్రాంతిన కుటుంబ సమ్మేళనను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి చిన్న పిల్లల ఆటలు పాటలతో సందడి చేయగా, పెద్దవారు వారికున్న అనుభవాలను వేదిక నుండి పంచుకున్నారు. అంతరం మధ్యాహ్నం విందును ఏర్పాటు చేసి, కుటుంబ పెద్దలకు సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదే కుటుంబానికి చెందిన ఉన్నత స్థాయిలో ఉన్న పలువురు వైద్యులు, న్యాయవాదులు, ఇతర ప్రముఖులు ఉన్నారు. ఈ సందర్భంగా జై ఆంధ్ర టీవీ ఎండీ, న్యాయవాది తేతలి దుర్గారెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి ఉమ్మడి కుటుంబం ప్రేమానురాగాలు, బంధాలు, బాంధవ్యాలు తెలియచేయాలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటువంటి ఆత్మీయ కలయికలు ఎంతోగానో దోహదపడతాయన్నారు. ఈలపల్లి హై స్కూల్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ పప్పు శ్రీనివాస రెడ్డి ఉమ్మడి కుటుంబం యొక్క ఆవశ్యకతను, కుటుంబ అంటే ఏమిటి, కుటుం బం ఎలా ఉండాలనిఅనిచక్కటి సందేశంతో కార్యక్రమాన్ని ముగించారు.

## మానవత్వమే సమాజ సంపద



**కాజులూరు, మేజర్ న్యూస్ :** మానవత్వమే సమాజ సంపద అని ఎస్ డి వి ఆర్ ఆర్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎస్కే వీరభద్రరాజు అన్నారు. బుధవారం మండలంలోని కోలంక ఎస్ డి వి ఆర్ ఆర్ ఉన్నత పాఠశాలలో 1986బి87 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఉదయం నుండే పూర్వ విద్యార్థులు రాకతో పాఠశాలలో సందడి నెలకొంది. నాడు మాట్లాడుకున్న మాటలతో ఒకరినొకరు పిలుచుకోవడం ఆనందం కలిగించింది. పలువురు ఉన్నత స్థానంలో ఉండడంతో పాటు పలువురు సాధారణ జీవితం గడుపుతున్నారు. ఒకరినొకరు పలకరించుకోవడంతో తెలియకుండా ఆనంద భాష్పాలు రాల్చారు. నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వీరభద్ర రాజు మాట్లాడుతూ నాడు ఎందరో విద్యార్థులు పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థానానికి చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలియక తో వారి కుటుంబాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. లక్షల ఆస్తి ఉన్నప్పటికీ విద్య లేకపోతే సమాజంలో ముందుకు సాగలేరన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముద్దన ప్రసాద్ జగతా వీర్రాజు శీలం వేణుగోపాల్ పసలపూడి శ్రీనివాస్ తిల్లపూడి మైసూర్ రాజు కొప్పిశెట్టి దుర్గారావు చెల్లపిల్ల సుబ్రహ్మణ్యేశ్వరి దుద్దు అఖిల దుద్దు లలిత చాగంటి రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం గ్రామదేవత కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు కన్నుల పండువుగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన గరగ నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొంతమంది ఘటాలు సమర్పించడంతో పాటు పొన్పులు వేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. విదేశాల నుండి వచ్చిన ఆడపడుచులు, బంధువుల రాకతో ఆత్రేయపురం అంతా పండుగ వాతావరణం నెలకొంది.

## అంగరంగ వైభవంగా అంబాజీపేట ప్రభల తీర్థం

– జనసంద్రగా మారిన ప్రభల తీర్థం





**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అంబాజీపేట ప్రభల తీర్థం బుధవారం అంగరంగ వైభవంగా సాగింది. అంబాజీపేట పి.గన్నవరం రహదారి జనసంద్రగా మారింది. ఎటుచూసినా జన ప్రవాహంతో అంబాజీపేట ప్రభల తీర్థం భక్తులతో కిక్కిరిసిపోయింది. తీర్థంలో కొలువుతీరిన ప్రభలు వివిధరకాల అలంకరణలో భక్తులను ఆకట్టుకున్నాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చినవారు ప్రభలతో సెల్ఫీలు ఫోటోల కోసం ఎగబడ్డారు. గత 118 సంవత్సరాల కాలంలో చరిత్రకలిగిన అలనాటి చక్రతీర్థం నేడు ప్రభల తీర్థంగా పేరొందింది. మాచవరం గ్రామంలో శ్రీ రామచంద్రునిచే ప్రతిష్ఠించిన శ్రీ రామఘట్టంనందు వేంచేసియున్న శ్రీ పార్వతీ రాజేశ్వరస్వామి, మాచవరం కందుల మల్లేశ్వరస్వామి, మాచవరం శ్రీ యువగణపతి స్వామివార్ల ప్రభలు గ్రామోత్సవం నిర్వహించి అనంతరం అంబాజీపేట ప్రధాన కూడలిలో జరుగు తీర్థం జరుగు ప్రదేశానికి చేరుకోవడంతో భక్తలకు దర్శించుకున్నారు. అంబాజీపేట ప్రభల కమిటి గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుగు ప్రభల ఉత్సవంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు డిజె, కూచిపూడి నృత్యం, తీన్ మార్, మ్యూజికల నైట్‌లు ఏర్పాటు చేసారు. ప్రభల తీర్దంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభల కమిటి అన్ని ఏర్పాట్లు చేసారు. పోలీసులు భక్తులకు, ప్రయాణికులకు వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ ను మళ్ళించారు.

### వడ్లమూరులో కంటే కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** వడ్లమూరు గ్రామం నందు బుధవారం రాష్ట్ర వైసీపీ కార్యవర్గ సభ్యులు కంటే వీర రాఘవరావు పెద్దాపురం మండల వైస్ ఎంపీపీ కంటే ప్రభావతి దంపతుల ఇంట వద్ద కంటే కుటుంబ సభ్యులు అందరూ మనవులు మనవరాలు కూతుళ్లు కొడుకులు కొడుకులు సుమారు 350 మంది కుటుంబ సభ్యులు ఎంతో ఘనంగా కలుసుకుని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా కంటే వీర రాఘవరావు ఆధ్వర్యంలో కుటుంబ పెద్దలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంటే నారాయణ కంటే సుబ్బరాజు, కంటే పెద్ద రాఘవ, కంటే నాగేశ్వరరావు, కంటే అన్నవరం, కంటే రామకృష్ణ, కంటే కృష్ణ అర్జునరావు, ధనం సంతోష్, సతీష్‌తో పాటు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎస్సై సిహెచ్ సుధాకర్‌కు గాయాలు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గతంలో ఆత్రేయపురం స్టేషన్ నందు ఎస్సైగా పనిచేసిన సిహెచ్ సుధాకర్ ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ప్రకారం ఎస్సై సుధాకర్ ప్రస్తుతం వీఆర్ అమలాపురం నందు పనిచేయుచున్నారు. ఈ నెల 16వ తేదీన విధులు ముగించుకొని ఆత్రేయపురం వచ్చుచుండగా లొల్ల లాకులు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వలన తలకు గాయం అయినది. చికిత్స నిమిత్తం రాజమండ్రి బొల్లినేని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతున్నారు. కొడుకు ప్రనూత్ చీకట్ల ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.వి.కిరణ్ కుమార్ తెలిపినారు.

## ఓటరు తుది జాబితా జనవరి 22న ప్రకటించడం జరుగుతుంది



– నామినేషన్లు స్వీకరించే తుది రోజు వరకూ ఓటరు నమోదు చేస్తాం
– ఇవిఎం, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్‌పై అవగాహన కల్పిస్తున్నాం
– కలెక్టర్ డా.మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషను జనవరి 22న విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు డాక్టర్ కె మాధవీలత తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ చాంబరులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు డా. కే. మాధవీలత మాట్లాడుతూ జనవరి 22వ తేదీన ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. నిరంతరం నామినేషన్లు చివరి తేది వరకు ఫారం-6 ద్వారా కొత్త ఓటర్లుగా చేరుటకు అవకాశం ఉంటుందని తెలియ చేశారు. కొత్తగా నమోదు చేసిన వారి పేర్లను సప్లిమెంటరీ జాబితా ద్వారా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు, అడ్రసు మార్పు, ఒకేడోరు నెంబరు తదితర సవరణలు చేసి సరిదిద్దడం జరిగిందని తెలిపారు. ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో ప్రతి విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అక్టోబర్ 27 నాటికి ఎస్ ఎస్ ఆర్ 2024 డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో 763694 పురుషులు, 796552 మహిళలు, 108 దర్డ్ జెండర్ వెరసి 1560354 ఓటర్ల ఉండగా, ఇప్పటి వరకు 1.1.2024 నాటికి తుది ఓటరు జాబితా మేరకు 785142 పురుషులు, 820515 మహిళలు, 105 మంది థర్డ్ జెండర్ వెరసి 16,05,762 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడంతో పాటు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కలిగించడంలో రాజకీయ పార్టీలు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, డిఆర్ఓ జే.నరసింహులు, ఆర్డీవో ఏ చైత్ర వర్షిని, రాజకీయ పార్టీలు ప్రతినిధులు కాంగ్రెస్ ఎన్.రమేష్ శ్యామ్, సిపిఎం ఎస్ ఎస్ మూర్తి లు , వైయస్ఆర్ సీపీ కే. రాజశేఖర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షోకాజ్ నోటీసులకు సమాధానాలు సిడిపిఓ ప్రతినిధికి అందజేసిన అంగన్వాడీలు



పెరవలి, మేజర్ న్యూస్ : అంగన్వాడీ టీచర్లు వర్కర్ల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా పెరవలి ఎంపిడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధి లో మూడు మండలాల పెరవలి ఉండ్రాజవరం నిడదవోలు సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ ఆధ్వర్యంలో జనవరి 17వ తేదీ బుధవారం నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించారు. అనంతరం పెరవలి సిడిపిఓ శ్రీలక్ష్మి అందుబాటులో లేకపోవడంతో సిడిపిఓ ఆదేశాల ప్రకారం సిడిపిఓ కార్యాలయం డేటా ఎంట్రీ ఆపరేటర్ కే ఆనంద్‌కు తమకు అందిన నోటీస్ లకు సమాధానాలను రాతపూర్వకంగా అందజేసి నకలు కాపీని అందుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ప్రాజెక్ట్ నాయకులు మాట్లాడుతూ అంగన్వాడిలసమ్మె పై రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ మొండి వైఖరికి నిరసనగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు అందరికీ షోకస్ నోటీసులు ఇచ్చారని ఆ నోటీసులకు అంగన్వాడి హెల్పర్స్ వర్కర్స్ రాతపూర్వకంగా సమాధానం అందజేశామన్నారు. కనీస వేతనం పెంచే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఎట్టి పరిస్థితులలో సమ్మె ఆపేది లేదని తమను భయభ్రాంతులకు గురి చేయటానికి రకరకాల పద్ధతిలో నోటీసులు పోస్టల్ లో పంపించారు కొన్ని ప్రాంతాల్లో గోడల కు అంటించారు దీనికి ధీటుగా సమాధానంగా ప్రాజెక్టు కార్యాలయం వద్ద అందచేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కంటే అదనంగా జీతాలు అమలు చేయాలి ఆఫీస్ అధికారులు నోటీసులు సమాధానం ఇవ్వకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ ఫోకస్ నోటీసు కు ఎవరు భయపడరని ఇందుమూలంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు లక్ష్మి కుమారి కార్యదర్శి కృష్ణవేణి నాగవేణి విశాలి శాంత కుమారి రామలక్ష్మి కే.లక్ష్మి మాధురి మమత దుర్గ దుర్గాలక్ష్మి మూడు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు అందరూ పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన గిరిజన సంఘం నాయకులు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :పండగ మీకు,పస్తులు వీలకా అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గిరిజన సంఘం నాయకులు బుధవారం ప్రశ్నించారు. పండుక కానుకలు ఇస్తానని నమ్మించిన జగన్ తమను పండుగ రోజున కూడా సమ్మెలో కూర్చోబెట్టావు అంటూ అంగన్వాడీలు బుధవారం దగ్గరగా నినదించారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం ఎదురుగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం 37వ రోజు కొనసాగింది,. శిబిరం వద్దకు వెళ్లి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు,మండల అధ్యక్ష,కార్యదర్శులు కుంజం జగన్నాథం,కొండ్ల సూరిబాబు,పాండవుల సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న అంగన్‌వాడీల ఉద్యమం రాబోయే కాలంలో చారిత్రాత్మకంగా నిలుస్తుందన్నారు. రోజురోజుకీ అంగన్‌వాడీలకు రాష్ట్రంలో అన్ని తరగతుల ప్రజల నుంచి,కార్మిక,ప్రజా సంఘాల నుండి మద్దతు పెరుగుతోందన్నారు,రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించనిపక్షంలో ప్రజా సునామీలో జగన్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి హామీ ప్రకారం తెలంగాణ కంటే ఎక్కువ జీతం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామారావు పాటలు పాడి అంగన్వాడీలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సిహెచ్ కుమారి,కె వెంకటలక్ష్మి,ఎల్ సత్యవతి, రమణి,రత్నం,చిన్నమ్మలు, సుందరమ్మ, నాగమణి, రాధ, భవాని, రాజేశ్వరి,లక్ష్మీ, వీరయ్యమ్మ, వీరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలో రోజురోజుకి చేరికల జోరు కొనసాగుతూనే వుంది. నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు, పార్లమెంటరీ ఇంచార్జ్ గంటి హరీష్ మాధురి ఆధ్వర్యంలో మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన మంగ లక్ష్మణరావు, గూడపాటి సాయిబాబు లు తమ అనుచరులు, పలువురు దళిత సామాజికవర్గానికి చెందినవారు సుమారు 70 మంది, నార్కెడిమిల్లి గ్రామం నుండి 30 మంది వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాల వల్ల, వైసీపీ నాయకుల అరాచకాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇది గమనించిన వైసీపీ పార్టీ శ్రేణులు సైతం ప్రజా శ్రేయస్సు కోసం వైసీపిని వీడి ప్రజా పాలన అందించే తెలుగుదేశం పార్టీ వైపు నడుస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని జోస్యం చెప్పారు. పార్టీలో చేరే ప్రతిఒక్కరికీ సముచిత న్యాయం కల్పిస్తామని, రాబోయే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమంతో కూడిన ప్రజా పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముదునూరు వెంకటరాజు, మెర్ల నాగేశ్వరరావు, కాయల జగన్నాథం, కరుటూరి నరసింహారావు, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభిరామారావు, కంతంశెట్టి శ్రీనివాసరావు, యల్లమిల్లి జగన్మోహన్, పాలంగి రవిచంద్ర, కోనాల అంబేద్కర్, పెండెం వెంకన్న, గూడపాటి శ్రీను, పల్లికొండ వజ్రకుమార్, మెర్ల లక్ష్మీపతి, మద్దింశెట్టి సత్యనారాయణ, తూము గణేష, దొడ్డపనేని త్రినాధ్, సాధనాల శ్రీను, తోట రజని, బందెలా ప్రసాద్, షేక్ గౌస్, మెర్ల సూరిబాబు, మెరిపే నాగేశ్వరరావు, బండారు వెంకట్రావు, పల్లేటి నరసింహమూర్తి, కందుల రాంబాబు, చెవ్వూరి సుబ్బారావు, శ్రీనురాజు, గూడేలా నాగేంద్ర అత్తిలి వెంకట్, చినబాబు తదితరులు పాల్గొన్నారు.